


శుక్రవారం 10 జూలై 2026 పేజీలు : 8

## శ్రీరాంపూర్ ఏరియా లో 24వ వార్షిక త్రైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశం



# ఎల్ నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి



- వ్యవసాయ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ అవసరం
- ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో ముందస్తు చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రావెల్లడి



# ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ వేగవంతం చేయాలి

- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో
- రాజకీయ పార్టీల సహకారం అవసరం
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

# సాంకేతిక సేవలను ప్రజలకు చేరవేయాలి



- ఫిర్యాదుల పై పారదర్శకంగా విచారణ చేపట్టాలి ...రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..
- గిరిజనులకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలి..సాంకేతిక సేవలను ప్రజలకు చేరవేయాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు



# శంషాబాద్ విమానాశ్రయంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి కోల్ బెల్ట్ ప్రాంత బీజేపీ నాయకుల ఘన స్వాగతం

**సింగరేణికి తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్ కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర బొగ్గు గనులు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీఎంఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. సింగరేణి సంస్థకు తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌ను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్ కేటాయింపు సింగరేణి సంస్థ భవిష్యత్తుకు ఎంతో కీలకమైందని, బొగ్గు ఉత్పత్తి పెరుగుదలతో పాటు సంస్థ ఆర్థిక బలోపేతానికి, వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రతకు, కొత్త ఉద్యోగ అవకాశాల కల్పనకు దోహదపడుతుందని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్‌తో పాటు ఇతర సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీఎంఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సింగరేణి కార్మికులను ప్రతిబింబించే రక్షణ హెల్మెట్లు ధరించి, బొగ్గు తట్టలు, గనుల పనిముట్లను చేతబట్టి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి వినూత్నంగా ఘన స్వాగతం పలికారు. డప్పు



చప్పుళ్లు, జైకారాలు, నినాదాలతో శంషాబాద్ విమానాశ్రయ పరిసరాలు మార్మోగాయి. పుష్పగుచ్ఛాలు అందజేసి కేంద్ర మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. కాషాయ కండువాలతో విమానాశ్రయ ప్రాంతం కళకళలాడగా, "కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి జిందాబాద్", "సింగరేణికి జై" అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, దుర్గం అశోక్, కందుల సంధ్యారాణి, సునీల్ రెడ్డి, ముకేశ్ గౌడ్, అందుగుల శ్రీనివాస్, పూనమ్ చంద్లో పాటు పలువురు బీజేపీ, బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11వ రోజుకు చేరిన సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్ష

**శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముందు కొనసాగిన ఆందోళన... పలు సంఘాల సంఘీభావం**

**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 11వ రోజుకు చేరుకున్నాయి. అందులో భాగంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు అధికారులు రిలే నిరాహార దీక్షను కొనసాగించారు. పే అప్‌గ్రేడేషన్, పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) బకాయిల చెల్లింపు, అధికారుల న్యాయమైన హక్కుల పరిరక్షణ తదితర డిమాండ్ల సాధన కోసం అధికారులు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఉదయం నుంచే నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన అధికారులు నిరసన వ్యక్తం చేస్తూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. 11వ రోజు దీక్షలో జి. రవీందర్ రెడ్డి (అదనపు మేనేజర్, శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్), ఆర్. సత్యనారాయణ (డిప్యూటీ సివిల్ ఇంజనీర్), బి. భరత్ భూషణ్ (డిప్యూటీ సివిల్ ఇంజనీర్), ఎం.డి. నజీర్ అహ్మద్ (డిప్యూటీ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్), కె. రాజు (సీనియర్ అండర్‌గ్రౌండ్ మేనేజర్, ఆర్కే--ఎన్‌టీ), ఎస్కే. సాదిక్ (అండర్‌గ్రౌండ్ మేనేజర్, ఐకే ఓపెన్‌కాస్ట్), ఎస్. ప్రసాద్ వర్మ (సీనియర్ సర్వే ఆఫీసర్, ఐకే--1ఏ), కేవీ శ్రీను (సీనియర్ సర్వే ఆఫీసర్, ఐకే ఓపెన్‌కాస్ట్), సీహెచ్. సాయి ప్రసన్న (సీనియర్ అండర్‌గ్రౌండ్ మేనేజర్, ఐకే--1ఏ) పాల్గొన్నారు. ఈ అధికారుల దీక్షకు పలు కార్మిక సంఘాల నాయకులు, వివిధ



సంఘాల ప్రతినిధులు హాజరై సంఘీభావం ప్రకటించారు. అధికారుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఉద్యమానికి మద్దతుగా అన్ని శాఖల అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఐక్యతను చాటాలని సీఎంఓఏఐ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని, అయినప్పటికీ తమ న్యాయమైన హక్కులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పే అప్‌గ్రేడేషన్‌ను వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్ పీఆర్‌పీ బకాయిలను చెల్లించాలని, అధికారుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. "మన ఐక్యతే మన బలం... మన హక్కుల సాధనే మన లక్ష్యం" అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని సీఎంఓఏఐ శ్రీరాంపూర్ ఏరియా నాయకులు స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సింగరేణి వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలను నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## ఎస్సైని కలిసిన హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు



**జన్నారం,జూలై9(ప్రజాజ్యోతి)** హ్యూమన్ రైట్స్ జన్నారం మండల అధ్యక్షుడు దావుల మల్లేష్ గురువారం రోజున ఎస్.ఐ ఉదయ్ కిరణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ చట్టానికి లోబడి అందరికీ సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు దావుల మల్లేష్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పిస్తామని పోలీసు శాఖకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండకూరి ప్రభుదాస్, ఆదర్శ ఫౌండేషన్ ప్రెసిడెంట్ లింగంపల్లి రాజలింగం, మామిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ వధూవరుల వేదిక కరపత్రాల ఆవిష్కరణ

**జూలై 12న మంచిర్యాల లయన్స్ భవన్‌లో వధూవరుల పరిచయ వేదిక**



**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్లూరి రవీంద్రాచారి కృషితో గత నాలుగేళ్లుగా దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆరు లక్షలకు పైగా విశ్వబ్రాహ్మణ కుటుంబాలను పరిచయం చేశామని తెలిపారు. ఈ వేదిక ద్వారా ఇప్పటివరకు సుమారు 30 వేల మంది వధూవరుల వివాహాలు జరిగాయని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో తొలిసారిగా మంచిర్యాలలో నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో సుమారు 200 కుటుంబాలు పాల్గొనగా, అందులో 12 వివాహాలు కుదిరినట్లు వివరించారు. విశ్వకర్మ ఫౌండేషన్, మంచిర్యాల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మంచిర్యాల చున్నబట్టీవాడ 100 ఫీట్ల రోడ్డులోని లయన్స్ భవన్లో విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంచిర్యాలతో పాటు పరిసర ప్రాంతాలు, ఇతర జిల్లాలకు చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వివాహం కావాల్సిన యువతీ యువకులు తప్పనిసరిగా హాజరుకావాలని, తమ వెంట 6ఐ4 సైజు రంగు ఫోటోతో పాటు కుటుంబ సభ్యులను తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ మోదుంపురం వెంకటేశ్వర్, బ్రహ్మశ్రీ ఈదులాయి సత్తయ్య, బ్రహ్మశ్రీ కొత్తూరి రాజయ్య, బ్రహ్మశ్రీ శ్రీరామోజు రమేష్‌బాబు, బ్రహ్మశ్రీ శ్రీరామోజు అనంతరామయ్య, బ్రహ్మశ్రీ చింతల మల్లేష్, బ్రహ్మశ్రీ పెద్దోజు హన్మంతు, ఆలయ పూజారి బ్రహ్మశ్రీ దోనోజు శ్రీధరాచార్యులు, బ్రహ్మశ్రీ మియాపురం వీరాచారి, బ్రహ్మశ్రీ కట్ట ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లకు ఎస్‌సీఎల్‌యూ సంఘీభావం

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలకు మద్దతు**



**మంచిర్యాల, 9, జులై (ప్రజాజ్యోతి):** సింగరేణి వ్యాప్తంగా సింగరేణి అధికారుల సంఘం చేపట్టిన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఎస్‌సీఎల్‌యూ) సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా ఎస్‌సీఎల్‌యూ అధ్యక్షులు పెద్దపెల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్ సింగ్ లు మాట్లాడుతూ, అధికారుల రిలే నిరాహార దీక్షలు పదో రోజుకు చేరుకున్నాయని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న అధికారులకు టీఎన్‌టీయూసీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి సీఎండీ, రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఇబ్బందులకు గురిచేసి నిరాహార దీక్షలు చేయాల్సిన పరిస్థితి తీసుకువచ్చిందని విమర్శించారు. సింగరేణి పరిరక్షణలో భాగంగా అధికారులకు రావాల్సిన జీతభత్యాలు, పీఆర్‌సీ, సీఎర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి జోక్యం చేసుకుని అధికారుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి దీక్షలను విరమింపజేయాలని కోరారు. లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధనకు పూర్తి మద్దతుతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఎల్‌యూ ఉపాధ్యక్షులు గద్దెల నారాయణ, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు రఘుపతి, టీఎన్‌టీయూసీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు ఎం. దామోదర్ రెడ్డి, కోశాధికారి పి. రాజన్నరసు, ప్రచార కార్యదర్శి ఉండి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొందు మల్లయ్య, గజ్జె దుర్గయ్య, చిటికెల రాయలింగు, ఎన్. పుల్లయ్య, ఎం.డి. అన్వర్, ఆవుల సుధాకర్, తలారి రాజు, ఎస్. దశరథం, సుందిళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయాలు

## వాంకిడిలో రైతుల రాస్తారోకో కిషన్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్..

## ఫెర్టిలైజర్ దుకాణాలపై చర్యలు తీసుకోవాలంటూ ఆగ్రహం





**ఆసిఫాబాద్ , జూలై 9 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో సబ్సిడీ యూరియా, ఇతర ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి ధర్నా నిర్వహించారు. దీంతో కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకుడు బోట్పెల్లి జయరాం, సోనాపూర్ గ్రామ సర్పంచ్ పంద్రం సురేష్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న యూరియాను ఫెర్టిలైజర్ దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.ఇప్పటికే ఫెర్టిలైజర్ యాప్‌తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో మళ్లీ కిషన్ యాప్‌ను తీసుకురావడం సమంజసం కాదన్నారు. గ్రామీణ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం పరిమితంగా ఉండటంతో యాప్‌ల వల్ల మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కిషన్ యాప్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆధార్ కార్డు ఆధారంగా ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా రైతులకు నేరుగా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాల లైసెన్సులు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని రైతు నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలాజీ స్కూల్‌లో ఎస్ఐఆర్ ఓటరు నమోదు ఆన్‌లైన్ ప్రక్రియ

**పరిశీలించిన కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్**



**మంచిర్యాల, 9, జులై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బాలాజీ స్కూల్‌లో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చందర్, బీఎల్‌వోలు రాజ్‌కుమార్, లక్ష్మి, అనూష, బీఎల్ఏలు బింగి సదానందం, చెవుల వాసు, శ్రీకాంత్ జాడి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా 4వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి అర్హులైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఓటరు వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందేందుకు ఎన్నికల సిబ్బందితో పాటు బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కార్పొరేటర్ కోరారు.

## గంగు ఉపేంద్ర శర్మ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి.



ఉద్యోగ జేఏసీ గంగు ఉపేంద్ర శర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దౌలతాబాద్ వాసుదేవ శర్మ వెంటనే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షుడు పెరంబుద్రి శ్రీకాంత్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి సీతారామ శర్మ, రాష్ట్ర నాయకులు భీమేష్ శర్మ,శ్రీకోటి జలెంధర్ లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సోదరులకు ఈరోజు ధూపదీప నైవేద్యం స్కీము రావడానికి, చిన్న తరహా ఆలయాల అర్చకులకు. రూపాయలు 2500 నుండి 10000, ఐడి కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్, మరణించిన ధూపదీప అర్చకులకు ఎక్స్గ్రేషియా, అలాగే ధూప దీప నైవేద్య అర్చకులకు ఒకటవ తేదీన జీతాలు రావడానికి కృషిచేసిన గంగు ఉపేంద్ర శర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అన్నారు.గంగు ఉపేంద్ర శర్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాసుదేవ శర్మ అర్చక లోకానికి క్షమాపణలు చెప్పి, ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేనియెడల ఆయనపై చర్యలు తీసుకోవడానికి అర్చకులంతా ఏకతాటిపై నిలుస్తామని అన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి భవనాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు కేంద్రాలుగా మారాలి

**19వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించిన మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు**





**మంచిర్యాల, 9, జులై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మహిళా శక్తి భవనాన్ని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు గురువారం సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి భవనాలు మహిళా సంఘాల కార్యకలాపాలకు, ఉపాధి శిక్షణ కార్యక్రమాలకు, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు, సమావేశాల నిర్వహణకు ఉపయోగపడే విధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తున్నామని పేర్కొన్నారు. ఈ భవనాలు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, స్థానిక కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి--యువరాజ్, మాజీ కౌన్సిలర్ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక సేవలను ప్రజలకు చేరవేయాలి

**ఫిర్యాదుల పై పారదర్శకంగా విచారణ చేపట్టాలి ...రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**

**గిరిజనులకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలి..సాంకేతిక సేవలను ప్రజలకు చేరవేయాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు**







**తాండూర్ జులై 9 (ప్రజాజ్యోతి** పోలీస్ అధికారులు ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించి, బాధితులకు నమ్మకం, భరోసా కల్పిస్తూ అండగా నిలవాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.గురువారం మంచిర్యాల జోన్ పరిధిలోని తాండూర్ సర్కిల్ పరిధిలోని మాదారం పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్, ఐటీ విభాగం సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించి,వారి విధుల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ హౌస్ అధికారిని ఎస్ఐ సౌజన్య వద్ద నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డులు,పెండింగ్ కేసుల వివరాలు మరియు ఇతర రికార్డులను పరిశీలించారు.అలాగే స్టేషన్ నిర్వహణ తీరును సమీక్షించి, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాల గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని స్టేషన్‌కు వచ్చే బాధితులు మరియు ప్రజలకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.ప్రతి కానిస్టేబుల్ తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి,ప్రజలతో మమేకమై శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు.విధుల్లో ఉన్న సమయంలో తప్పనిసరిగా లాఠీ వెంట ఉంచుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్వహించాలని ఆదేశించారు.అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,తాండూర్ సి. ఐ. దేవయ్య, బెల్లంపల్లి సిఐ శ్రీనివాస్ .తాండూర్ ఎస్సై ప్రసాద్ రావ్ సిబ్బంది ఉన్నారు.

## దేవాలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం అందజేసిన మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు



**మంచిర్యాల, 9, జులై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కోసం రూ.50 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు సురేఖ ప్రేమ్‌సాగర్ రావు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో రైతులు, మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సురేఖ ప్రేమ్‌సాగర్ రావు అందించిన సహకారానికి కృతజ్ఞతగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, స్థానిక కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి--యువరాజ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో వైద్య శిబిరాలు

**63 మందికి వైద్య పరీక్షలు - ఉచితంగా మందుల పంపిణీ**

**వర్షాకాల వ్యాధులపై అవగాహన కల్పన**





**ఆసిఫాబాద్ జులై 9 (ప్రజా జ్యో** తిరాపిడ్ ఫీవర్ సర్వే కార్యక్రమంలో భాగంగా ఆదివాసీ గిరిజన గ్రామాలైన సర్వెపల్లి, వెల్గి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు ఎక్కువగా దోమల ద్వారా సంక్రమిస్తాయని, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆరోగ్య సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కల్పించారు. దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి 63 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, వెల్గి హెచ్ యం జగన్నాథ్, ఏ ఎన్ యం లు పుష్ప, రమాదేవి, ఆశా కార్యకర్త కమలలి తదితరులు పాల్గొన్నారు.గ్రామస్తులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# విద్యార్థి శక్తికి ప్రతీకగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు

**మంచిర్యాలరూరల్ జూలై 09(ప్రజాజ్యోతి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ,పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక వెంకటేశ్వర థియేటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కాలేజీ రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహం వరకు ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని చాటే నినాదాలతో ర్యాలీని విజయవంతం చేశారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఏబీవీపీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు మామిడి అక్షిత మాట్లాడుతూ 1949 జూలై 9న స్థాపించబడిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేడు దేశంలోనే అగ్రగామి విద్యార్థి సంఘంగా ఎదిగిందని అన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం,విద్యా వ్యవస్థ బలోపేతం,జాతీయ భావన పెంపొందించడంలో ఏబీవీపీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.తెలంగాణలో విద్యార్థులు



ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ పలు ఉద్యమాలు చేపట్టి విజయాలు సాధించిందని, విద్యార్థి ప్రయోజనాల పరిరక్షణలో సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా వ్యవస్థ ప్రముఖ చెట్టి శ్రీనివాస్,నగర సంఘటన కార్యదర్శి మహేష్, నాయకులు చరణ్,ఈశ్వర్,చరణ్ తేజ, వరుణ్, సందేశ్తో పాటు పలువురు కార్యకర్తలు,విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-16, 19, 23 క్రికెట్ ఎంపికలు

**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన బెల్లంపల్లిలో మంచిర్యాల, కొమరం భీం జిల్లాల స్థాయి అండర్-16, అండర్-19, అండర్-23 క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, సీనియర్ కోచ్ జాడి శేఖర్ తెలిపారు.స్థానిక శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీలో ఈ ఎంపికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు సొంత క్రికెట్ కిట్ బ్యాగ్, తెలుపు రంగు దుస్తులు (వైట్ డ్రెస్), ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు హైదరాబాద్లో నిర్వహించే జోనల్ స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 62814 20180, 79810 98009 నంబర్లను సంప్రదించాలని



నిర్వాహకులు కోరారు.

# రైతులను దోచుకుంటున్న వ్యాపారులు అధికారులు నిద్రపోతున్నారా?

ప్రభుత్వ ధరకే ఎరువులు ఇవ్వాలి - లేకుంటే ఆందోళన

అక్రమ ఎరువుల డీలర్లపై కఠిన చర్యలు తీసుకోండి - దుర్గం దినకర్

**ఆసిఫాబాద్ జూలై 9 ప్రజా జ్యోతి** జిల్లాలో ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు సమర్థంగా స్పందించడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ విమర్శించారు.గురువారం ఆయన మాట్లాడుతూ సాగు సీజన్లో రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు ఎరువుల వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువకు విక్రయిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేసే పరిస్థితి రావడం అధికారుల పర్యవేక్షణ లోపానికి నిదర్శనమన్నారు. జిల్లావ్యాప్తంగా ఫెర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు




తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఎరువుల డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు బిల్లులు ఇవ్వకుండా విక్రయాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు.ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధరలకే రైతులకు ఎరువులు అందేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.రైతుల ప్రయోజనాల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, అక్రమ ఎరువుల విక్రయాలను అరికట్టాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని దుర్గం దినకర్ హెచ్చరించారు.

# మానవత్వాన్ని చాటిన బెల్లంపల్లి సీనియర్ సిటిజన్స్ వాకర్స్



**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నంబర్--2 గ్రౌండ్ సీనియర్ సిటిజన్స్ వాకర్స్ మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానిక టేకుల బస్తీకి చెందిన నరసింహులు భార్య స్రవంతి అనారోగ్యంతో కరీంనగర్లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. సీనియర్ సిటిజన్స్ వాకర్స్ మొత్తం రూ.17,700 విరాళాన్ని సేకరించి స్రవంతి వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నంబర్--2 గ్రౌండ్ సీనియర్ సిటిజన్స్ వాకర్స్ సభ్యులు పాల్గొని తమ సహృదయతను చాటుకున్నారు.

# శ్రీరాంపూర్ ఓసీపీలో డీజీఎంఎస్ ఉన్నతాధికారుల తనిఖీలు

భద్రతా ప్రమాణాలపై సమీక్ష.. బొగ్గు ఉత్పత్తి ప్రాంతాల పరిశీలన..

అధికారులకు కీలక సూచనలు



**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** 24వ వార్షిక త్రైపాక్షిక భద్రతా సమావేశాల్లో పాల్గొనేందుకు శ్రీరాంపూర్కు విచ్చేసిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీజీఎంఎస్) అధికారులు గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనుల్లో క్షేత్రస్థాయి తనిఖీలను నిర్వహించారు. ఇందులో భాగంగా డీఎంఎస్ (మైనింగ్) సాగేష్ కుమార్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్తో కలిసి శ్రీరాంపూర్ ఓపెన్కాస్ట్ ప్రాజెక్టు (ఎస్ఆర్పీ ఓసీపీ)ని సందర్శించారు. ముందుగా ప్రాజెక్టు ఆఫీసు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఓసీపీ వర్కింగ్ ప్లేసులు, చట్టబద్ధ అనుమతులు, గనిలో చేపడుతున్న పనుల తీరు, భద్రతా ఏర్పాట్లు, రక్షణ చర్యలు తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఓపెన్కాస్ట్ గనిలోని బొగ్గు ఉత్పత్తి ప్రాంతాలను స్వయంగా సందర్శించి, పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని రక్షణ చర్యలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. భద్రతా నిబంధనలను నిష్ఠగా పాటిస్తూ ఉత్పత్తి కొనసాగించేలా అవసరమైన వ్యూహాలను అమలు చేయాలన్నారు. ఎస్ఆర్పీ ఓసీపీకి విచ్చేసిన డీఎంఎస్ (మైనింగ్) సాగేష్ కుమార్కు జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్తో కలిసి ప్రాజెక్టు అధికారి సీహెచ్. వెంకటేశ్వర్లు పూలమొక్క, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఓసీ సైట్ ఆఫీస్ ప్రాంగణంలో సాగేష్ కుమార్ మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశాన్ని అందించారు. ఈ తనిఖీలు, సమీక్ష కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి సీహెచ్. వెంకటేశ్వర్లు, మేనేజర్ మధుసూదన్, ప్రాజెక్టు ఇంజనీర్ నాగరాజు, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్రావు, డిప్యూటీ ఎస్ఎస్ఓ సంపత్రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి





**మంచిర్యాల, 9, జూలై (ప్రజా జ్యోతి):** మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సురేఖమ్మల ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2 టౌన్ ప్రాంతంలోని పలు డివిజన్లలో మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 38వ డివిజన్ కార్పొరేటర్ పూదరి తిరుపతి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలవుతున్న తీరును పరిశీలించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఫారాల సేకరణ, ఓటర్లకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. విధుల్లో ఉన్న అధికారులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించి, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అలాగే, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను కోరారు.

## ఆర్మూర్ లో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

**– ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిందర్**



**మామడ జూలై 10 ( ప్రజా జ్యోతి)** విద్యార్థుల భారీ ర్యాలీ ప్రదర్శన నిజామాబాదు , జూలై 9:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవం మరియు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ నగరం లో ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ఏబీవీపీ నాయకులు మరియు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో ఏబీవీపీ పరిషత్ జెండాలు పట్టుకుని "భారత్ మాతా కీ జై", క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణం అంటూ చేసిన నినాదాలతో నిజామాబాదు పురవీధులు మారుమోగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏబీవిపి ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిందర్ మాట్లాడుతూ.. 1949 జూలై 9న ప్రారంభమైన ఏబీవీపీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి శక్తుగా ఎదిగిందని కొనియాడారు. కేవలం విద్యా రంగ సమస్యలపైనే కాకుండా, విద్యార్థుల్లో జాతీయ భావాలు, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించడంలో ఏబీవీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. "జ్ఞానం – శీలం – ఏకత" అనే నినాదంతో కోట్లాది మంది విద్యార్థులను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేస్తోందని అన్నారు ఖానాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, మరియు ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో విద్యార్థి లోకాన్ని ఏకం చేసి మరిన్ని ప్రజాస్వామ్య పోరాటాలకు సిద్ధమవుతామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రీతం, సాయికుమార్, రక్షిత్,దినేష్, భాస్కర్, బాలకృష్ణ, సన్నీ, స్నేహిత్,చెర్రీ,లక్కీ దీపన్, రాజకుమార్, దినేష్, రిచిత్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి

**దుష్ప్రచారం, అసభ్య పోస్టులపై కఠిన చర్యలు – జిల్లా ఎస్పీ నితికా పంత్ అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే 100, 112 కు సమాచారం ఇవ్వాలి**



**ఆసిఫాబాద్ జూలై 9 ప్రజా జ్యోతి** సోషల్ మీడియా వేదికలను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించాలని కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ సూచించారు.బుధవారం ఆమె మాట్లాడుతూ ఎవరినైనా ఉద్దేశపూర్వకంగా కించపరిచే పోస్టులు, అసత్య ప్రచారాలు, అవమానకర వ్యాఖ్యలు లేదా సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టే కంటెంట్‌ను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.తప్పుడు ప్రచారం, అసభ్యకర వ్యాఖ్యలు, నకిలీ ఖాతాల ద్వారా వేధింపులకు పాల్పడే వారిపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా అత్యవసర సేవల నంబర్లు 100 లేదా 112 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సి.ఎం.ఆర్. లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

**రైస్ మిల్లర్లకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం**



**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. (కస్టమ్ మిల్డ్ రైస్) లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైస్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని కేటాయించి సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లర్లు అధికారులు సమన్వయంతో లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు చేయాల్సిన చెల్లింపులను త్వరగా పూర్తి చేయడంతో పాటు, డీలర్లకు కేటాయించిన ధాన్యాన్ని వేగంగా తరలించాలని ఆదేశించారు. డిఫాల్టర్లు తమ బకాయిల్లో కనీసం 70 శాతం త్వరగా చెల్లించాలని, ఆగస్టు 31వ తేదీలోపు సి.ఎం.ఆర్. డెలివరీ పూర్తి అయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## నేటి విద్యా బంద్‌కు డీవైఎఫ్ఐ మద్దతు

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి: చాపిడి పురుషోత్తం**




**ఆసిఫాబాద్ జూలై 9 ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా నేడు జరుగుతున్న విద్యాసంస్థల బంద్‌కు డీవైఎఫ్ఐ పూర్తి మద్దతు ప్రకటించినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం తెలిపారు. రెబ్బెనలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరారు. అలాగే విద్యాశాఖ మంత్రి నియామకం, ఎంఈవో, డీఈవో, ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి

**కెరమెరి మండల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ కె.హరిత**

**డ్రాప్ అవుట్ లను గుర్తించి తిరిగి స్కూల్ కు తేవాలని ఆదేశం**



**కెరమెరి జూలై 9 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.గురువారం కెరమెరి మండలం పెద్దపట్నాపూర్ లోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టిక, వంటగది, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను గుర్తించి సోమవారంలోగా పాఠశాలకు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి వద్ద ఆధార్ కార్డు ఉండేలా చూడాలన్నారు. విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టిక ఆహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని ఆదేశించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియా లో 24వ వార్షిక త్రైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశం

## రక్షణే తొలి ప్రాధాన్యత.. 'జీరో హార్మ్' లక్ష్యంతో ముందుకు సాగుతున్న సింగరేణి








**మంచిర్యాల, 9, జులై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ వేదికగా 24వ వార్షిక త్రైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశంను (యాన్యువల్ సేఫ్టీ ట్రైపార్టైట్ మీటింగ్) గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో, ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి డీజీఎంఎస్ అధికారులు, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరై గనుల భద్రత, ప్రమాదాల నివారణ చర్యలు, కార్మిక సంక్షేమంపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశానికి డీజీఎంఎస్ (మైనింగ్) సాగేష్ కుమార్, డీడీజీఎంఎస్ (మైనింగ్) దీపక్ కుమార్ ప్రభాకర్, డీడీజీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి డీజీఎంఎస్ తరఫున హాజరుకాగా, సింగరేణి డైరెక్టర్ (పర్సనల్ అండ్ పరిపాలన) కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి గీతం, డీజీఎంఎస్ గీతాలను ప్రదర్శించి, రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. గని ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని భూగర్భ, ఉపరితల గనులు, వివిధ విభాగాల్లో అమలవుతున్న భద్రతా చర్యలపై విస్తృతంగా సమీక్షించారు. గత ఏడాది జరిగిన 23వ వార్షిక త్రైపాక్షిక భద్రతా సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, పెండింగ్ అంశాల పురోగతి, ప్రమాదాల నివారణ చర్యలు, యంత్రాలు, పరికరాల భద్రత, విద్యుత్ భద్రత, కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణిలో రక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులకు నిరంతరం భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, "అవర్ ఎయిమ్ జీరో హార్మ్" లక్ష్య సాధన కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలో భద్రతను ప్రతి పనిలో అంతర్భాగంగా మార్చామని తెలిపారు. ఉద్యోగులతో ఎస్ఓపీ, సీఓపీ విధివిధానాలను పూర్తిగా అవగాహన కల్పించిన తరువాతే పనులు ప్రారంభించే విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. అలాగే వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు ముందుగానే ప్రమాద పరిస్థితులను గుర్తించి నివారణ చర్యలు చేపట్టేలా ప్రత్యేక శిక్షణ, అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) కె. సాయిబాబు, బెల్లంపల్లి రీజియన్ జీఎం (సేఫ్టీ) రఘుకుమార్, జీఎం (రెస్క్యూ--ఆర్జీ--2) శ్రీనివాస్ రెడ్డి, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, సీఎంఓఏఐ శ్రీరాంపూర్ అధ్యక్షుడు లక్కాకుల మహేష్ తదితరులు పాల్గొని కార్మికుల భద్రతకు సంబంధించిన సమస్యలు, సూచనలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో వచ్చిన సూచనలను అమలు చేయడం ద్వారా గనుల్లో మరింత సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని అధికారులు నిర్ణయించారు.

# ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ వేగవంతం చేయాలి

### ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో
### రాజకీయ పార్టీల సహకారం అవసరం
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 9, జులై (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను, రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య (స్థానిక సంస్థలు), వి. రాములు (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష గురువారం సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయం చేయడంతో పాటు, నింపిన ఫారాలను బూత్ స్థాయి అధికారులతో కలిసి సేకరించాలని తెలిపారు. సేకరించిన వివరాలను బీఎల్ఓలు ఎప్పటికప్పుడు బీఎల్ఓ యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు .అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా కూడా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని, దీనిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బూత్ స్థాయి ఏజెంట్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు మహర్ సంఘ నాయకుల మెమోరాండం



**సోనాల, జులై 09 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలో ఈరోజు మహర్ సంఘ సమస్యల గురించి నాయకులు, సోనాల మండల ఎమ్మార్వో మల్లేష్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తమ ప్రధాన డిమాండ్ అయినా ఎస్సీ మహర్ క్యాస్ట్ సర్టిఫికెట్ అధికార పరిధి ఆర్డిఓ నుండి తప్పించి ఎమ్మార్వోకు అధికారం కల్పించాలని, ఎస్సీ మహర్ 2024 బుద్ధిష్ట డేటా ప్రకటించాలని, బుద్ధ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. మరియు బౌద్ధ భిక్షువులకు, ఆచార్యులకు గౌరవ వేతనం ప్రకటించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోనాల మండల బుద్ధిష్ట సొసైటీ అధ్యక్షులు అమృత రావు పాటిల్, ప్రధాన కార్యదర్శి పాముల మహేష్, ఉపాధ్యక్షులు చంద్రకాంత్ మునేశ్వర్, మండల కార్యవర్గ సభ్యులు లోకండే మారుతి పాల్గొన్నారు.

## జూలై 20 తర్వాత సమ్మెకు సిద్ధం..

**జీతాల పెంపుతో పాటు పెండింగ్ వేతనాలు, ఈపీఎఫ్--ఈఎస్ఐ జమ చేయాలి**

**సీఐటీయూ నాయకులు**




**మంచిర్యాల, 9, జులై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు, పేషెంట్ కేర్ సిబ్బంది తదితర కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అబ్బోజు రమణ, జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ లు మాట్లాడుతూ, కాంట్రాక్టర్ నవంబర్ నెలకు సంబంధించిన ఈపీఎఫ్, ఈఎస్ఐ బకాయిలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్తగా చేరిన కార్మికులకు జనవరిలో పనిచేసిన 11 రోజుల వేతనం, ఫిబ్రవరి నెల జీతం, ఫిబ్రవరి నుంచి మే వరకు ఈపీఎఫ్, ఈఎస్ఐ బకాయిలను చెల్లించాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు ఐడీ కార్డులు, యూనిఫాంలు అందజేయాలని, రాష్ట్ర ప్రభుత్వం జూలై 15లోపు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోకపోతే జూలై 20 తర్వాత విధులు బహిష్కరించి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు చల్లూరి దేవదాస్, ఆసుపత్రి శానిటేషన్ కార్మికులు రమేష్, లక్ష్మణ్, అన్వర్, జోష్న, సృజన, తిరుమల, విజయమ్మ, పద్మ, శిరీష, దీప, వరలక్ష్మి, వెంకటేష్, సునీత, లలిత, రజిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## లాఖంపూర్ ఆశ్రమ పాఠశాల లో ఉచిత వైద్య శిబిరం



**నేరడిగొండ, జూలై 09 (ప్రజాజ్యోతి):**మండలంలోని లాఖంపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల హాస్టల్‌లో గురువారం విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను పరీక్షించి, వారికి అవసరమైన మందులు, వైద్య సూచనలు అందజేశారు.కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తో పాటు పోషకాహారం తీసుకోవాలని విద్యార్థులకు వైద్య సిబ్బంది సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎ. సంతోష్, హెచ్‌డబ్ల్యూ శ్రీవేణి, పీడీ రాధ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**

**మాజీ ఎంపీపీ బేరా సత్యనారాయణ ఇంటిపై దాడి ఘటనపై సీపీకి ఫిర్యాదు**



**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా లో మాజీ ఎంపీపీ, బీజేపీ నాయకుడు బేరా సత్యనారాయణ నివాసంపై ఇటీవల జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, దాడికి పాల్పడిన వారితో పాటు దీని వెనుక ఉన్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ (సీపీ)ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, మాజీ ఎంపీపీ బేరా సత్యనారాయణ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు గుండాలతో దాడి చేయించారం టూ ఆరోపించారు. ఈ ఘటనను పోలీసులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని నిష్పక్షికంగా విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిని మాత్రమే కాకుండా, ఈ ఘటనకు కుట్ర పన్నిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై దాడులు పెరిగాయని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన పాలకులు, భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని రఘునాథ్ వెరబెల్లి అన్నారు. రాజకీయ విభేదాలను హింసాత్మక ఘటనలకు దారి తీయకుండా పోలీసులు చట్టాన్ని సమానంగా అమలు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులందరినీ గుర్తించి చట్టం ముందు నిలబెట్టాలని ఆయన పోలీసు అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బేరా సత్యనారాయణ, సత్రం రమేష్, అమ్మిరిశెట్టి రాజ్‌కుమార్, ఈర్ల సదానందం, రవి గౌడ్, గుండా ప్రభాకర్, కొండ వెంకటేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణికి మరిన్ని బొగ్గు బ్లాక్‌లు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరిన ఐఎన్‌టీయూసీ

**తాడిచెర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపుపై కేంద్ర మంత్రి**

**జి. కిషన్ రెడ్డికి డా. జనక్ ప్రసాద్ కృతజ్ఞతలు**



**మంచిర్యాల, 9, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కు తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌ను కేటాయించినందుకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. జనక్ ప్రసాద్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, తాడిచెర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపు సింగరేణి సంస్థ భవిష్యత్ అభివృద్ధికి, బొగ్గు ఉత్పత్తి పెంపునకు, కార్మికుల దీర్ఘకాలిక ఉపాధి భద్రతకు ఎంతో కీలకమైన నిర్ణయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సింగరేణి సంస్థకు కొత్త ఊపునిస్తుందని అన్నారు. అలాగే, సింగరేణి సంస్థ తక్షణ బొగ్గు అవసరాలను తీర్చడంతో పాటు భవిష్యత్ ఉత్పత్తి స్థిరత్వాన్ని సాధించేందుకు మణుగూరు డిప్‌సైడ్ పీకేఓసీ, కోయగూడెం బ్లాక్, సత్తుపల్లి బ్లాక్ చెన్నూర్ సౌత్, వెంకటాపూర్ చిటగూడ, వెంకటాపూర్, శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌లను కూడా ఎస్‌సీసీఎల్‌కు కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. కోయగూడెం బ్లాక్ సత్తుపల్లి బ్లాక్‌లను గతంలో వేలం ద్వారా ప్రైవేట్ సంస్థలకు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు గనుల కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. కోయగూడెం బ్లాక్-కు సంబంధించిన కోల్ బ్లాక్ డెవలప్‌మెంట్ అండ్ ప్రొడక్షన్ అగ్రిమెంట్‌ను నామినేటెడ్ అథారిటీ రద్దు చేసినట్లు సమాచారం ఉందని, సత్తుపల్లి బ్లాక్ విషయంలో కూడా విజయవంతమైన బిడ్డర్ ఇప్పటివరకు అవసరమైన ఒప్పందంలో ప్రవేశించలేదని వివరించారు. ఈ నేపథ్యంలో గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం--1957లోని సెక్షన్ 11ఏ, సెక్షన్ 17ఏ(2) నిబంధనల ప్రకారం కోయగూడెం బ్లాక్ సత్తుపల్లి బ్లాక్‌లను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయిస్తే సంస్థ బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రపడుతుందని, తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా దేశ ఇంధన భద్రతకు కూడా బలమైన మద్దతు లభిస్తుందని డా. జనక్ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ధర్మపురి, త్యాగరాజన్, కాంపెల్లి సమయ్య, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, అనుగు రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దాస్, నాయకులు ల్యాగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉచిత ఆటోరవాణా సౌకర్యం




**పాత ఎల్లాపూర్ లో ప్రారంభించిన ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జూలై 9 (ప్రజా జ్యోతి)**ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్లో ఆ గ్రామ సర్పంచ్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి సొంత ఖర్చులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఆటో రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు గురువారం గ్రామంలో పాల్గొన్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ ఆటో వాహనాన్ని ప్రారంభించి స్వయంగా నడిపారు విద్యార్థుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన సర్పంచ్ను ప్రశంసించారు అనంతరం గ్రామంలో అభివృద్ధి బాగంగా పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ,గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ప్రజలంతా గ్రామాల్లో స్వచ్ఛత పాటిస్తూ,పర్యావరణ రక్షణకు కృషి చేయాలి అన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం ఉచిత ఆటో ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. విద్యార్థులు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకొని తూచా తప్పకుండా పాఠశాలకు విచ్చేసి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు ఈ



కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి తో పాటు డిసిసి ఉపాధ్యక్షులు రాజుర సత్యం గొర్రె గంగాధర్ ఇతర సర్పంచులు సచిన్ నవీన్ యాదవ్ పిఏసిఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్ తూమ్ చరణ్ నేరం సత్యనారాయణ అబ్బు బాయ్ గోల్కొండ ధర్మారాజు హై స్కూల్ హెచ్ఎం ఆసూరి శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దుర్గాభవాని గ్రామస్తులు,అధికారులు,కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ కలిపింది ఇద్దరినీ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్, బి ఆర్ ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్**

**ఆశ్చర్యం పొందిన అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**ఖానాపూర్ జూలై 9 (ప్రజా జ్యోతి)**ఉత్తర, దక్షిణ ధ్రువాలుగా నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష నేతలుగా పేరొందిన నాయకులను ఒకే సమయంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్, బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ లను ఒకే వేదికపై ఇద్దరిని పోచమ్మ కలిపింది ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఒకరిపై ఒకరు ఏడతెరిపి లేకుండా దుమ్మెత్తిపోసుకున్న ప్రస్తుత ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్‌లు కలిసి పోచమ్మ దేవత ఆలయంలో తారాసపడడంతో అధికార పార్టీ కాంగ్రెస్సేనులు ప్రతిపక్ష బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంగుతున్నారు మున్సిపల్ ఎన్నికల నుండి ఇద్దరు నేతలు ఎవరి కార్యక్రమాలను వాళ్ళు నిర్వహించుకుంటూ, అప్పటినుండి ఇప్పటి వరకు ఎదురెదురుగా కలిసిన సంఘటనలు కలుగలేదు అయితే ఇందుకు వేదిక నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఇద్దరు ఒకే సమయంలో తారసపడ్డారు ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో



పోచమ్మ దర్శనానికి రాగా అప్పటికే పోచమ్మ దర్శనానికి వచ్చిన బి ఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ బుక్య జాన్సన్ నాయక్ లు ఒకరికొకరు మర్యాదపూర్వకంగా కరాచలనం తో నమస్కరించుకున్నారు పోచమ్మ తల్లికి ఇద్దరు నేతలు వేరువేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా ఆలయ కమిటీతో పాటు గ్రామస్తులు ఇరువురికి సమతూకంగా శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు రాజకీయాలు ఎన్ని ఉన్నా పార్టీలు ఏ స్థాయిలో ఉన్న అధికారమైన, ప్రతిపక్షమైన దైవ సన్నిధిలో ఒకటేనని ఇద్దరు నాయకులు క్రమశిక్షణతో ఇరువైపులా తమ బలగాలతో మెలగడాన్ని, పోచమ్మ తల్లి ఈ సంఘటన వల్ల ప్రజలకు రుజువు చేసింది దీంతో ఇరు పార్టీల కార్యకర్తలు ఆశ్చర్యంగా ఇరువురి కదలికలను తిలకించారు

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

**విశ్రాంత ఉద్యోగుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యము**

**జిల్లా సంఘం నాయకులు**

**మంచిర్యాల,9,జులై ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో జిల్లా సంఘం నాయకులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సూర్యనగర్‌లో విశ్రాంత ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సూర్యనగర్‌కు చెందిన మాజీ కార్మిక నాయకుడు మియాపురం వీరాచారి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నరసయ్య, ఉపాధ్యక్షులు గంగన్న, సూర్య నగర్ కు చెందిన విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు గంధం శంకర్, పార్వతి లింగయ్య, దండవేణి లక్ష్మణ్, మొధుపురం వెంకటేశ్వర్లు, ఈ రాజేశం, అల్లి శంకర్, ఎస్ వెంకటేశ్వర్లు, ఐ శంకర్, తదితరులు హాజరై, త్వరలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనం ఉద్దేశాలు, కార్యక్రమ రూపరేఖలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రిటైర్ అయిన తర్వాత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి



ఐక్యతే ప్రధాన బలమని అన్నారు. అధికారులు, ఉద్యోగులతో పోలిస్తే విశ్రాంత కార్మికులకు అనేక విషయాల్లో వివక్ష ఎదురవుతోందని, తమకు రావాల్సిన హక్కులు, సంక్షేమ ప్రయోజనాలు సాధించుకోవాలంటే అందరూ ఒకే వేదికపై ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తో పాటు సంబంధిత యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సూర్యనగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ, సంఘం పిలుపునకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. "సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ సమావేశం ముగిసింది.

# 11న జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు రాక

**ఆసిఫాబాద్, జూలై 9 ప్రజా జ్యోతి** రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల 11న జిల్లాలో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని మంత్రి అదనపు పి.ఎస్. నానిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు ఆసిఫాబాద్ మండలం మాణిక్‌గూడలో గ్రామపంచాయతీ భవనం, కెరమెరి మండలం ధనోరలో వి.ఓ. భవనం, వాంకిడి



మండలం కోమటిగూడలో గ్రామపంచాయతీ భవనాలను మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని వడపల్లి గార్డెన్‌లో నిర్వహించే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ ప్రకటన విడుదల చేసింది.

## విద్యాహక్కు చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి.

**ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, వసతులు, ఫీజులపై పర్యవేక్షణ పెంచాలని ఎంఈఓకు బీఎస్పీ వినతి.**



**మందమర్రి, జూలై 08( ప్రజాజ్యోతి ):**మందమర్రి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం (ఆర్‌టీఈ) నిబంధనలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కోరారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రాథోడ్ రమేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, మౌలిక వసతులు, ఫీజుల వివరాలపై సమగ్ర పరిశీలన చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేసేలా పర్యవేక్షణ నిర్వహించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. విద్యార్థుల హక్కులకు భంగం కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గాజుల శంకర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎం.డి. మాతిన్ ఖాన్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భూముల రీ- సర్వే ముమ్మరం

**సీసీఎల్ఏ లోకేష్ కుమార్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9, (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరా బాద్ నుండి సర్వే కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి రీ-సర్వే పురోగతి, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ఆ యన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడు తూ రీ-సర్వే ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలోని నాన్-క్లస్టర్ పరిధిలో ని 373 గ్రామాలతో పాటు, ప్రతి జిల్లా నుండి 70 గ్రామాల చొప్పున మొత్తం 2,200 గ్రా మాలను ఎంపిక చేయడం జ రిగిందని తెలిపారు. ఈ గ్రా మాల్లో సర్వేను వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను సైతం వినియోగించుకోవాలని నిర్ణయించారు. రాబోయే నవంబర్ నాటికి దాదాపు 50 నుండి 60 శాతం రీ-సర్వే పనులను ముగించేలా స్పష్టమైన ప్రణా ళికతో ముందుకు సాగాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రూ, ల్యాండ్ సర్వే ఎడి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితో పాటు ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి






జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)**జిల్లాలోని గ్రామాల ను అభివృధితో పాటు ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దు కోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు.గురువారం స్థానిక రెవెన్యూ గార్డెన్‌లో "గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్ర ణాళిక (విబిజి రామ్ జీ), ఘనవ్యర్థ నియమాలు- 2026" పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేవలం ఒక సంవత్స రానికే కాకుండా, ప్రజాప్రతి నిధుల పదవీ కాలానికి సరిపడే లా సుదీర్ఘ సమగ్ర ప్రణాళికల ను సిద్ధం చేయాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శు లను ఆదేశించారు. వీబీజీ రామ్ జీ పథకం కింద గత ఉపాధి హామీ కంటే ఎక్కువ మెటీ రియల్ పనులకు అవకాశం ఉందని తెలిపారు. పాఠశాలల కొత్త గదులు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, శౌచాలయాల నిర్మాణం, వాటి మరమ్మతు పనులను ఈ పథకం ద్వారా చేపట్టవచ్చని వివరించారు. గ్రామ పంచాయతీలు కేవలం ప్రభుత్వ నిధుల పైనే ఆధారపడకుండా సొంతగా ఆదాయంపై సమకూర్చు కునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవా లన్నారు. అలాగే ట్రేడ్ లైసె న్సులు, బిల్డింగ్ పర్మిషన్లపై ప్ర త్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా గ్రామాల్లో మరిన్ని మౌ లిక వసతులు కల్పించవచ్చని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిరంతరం డ్రైనేజీల క్లీనింగ్, వీధుల శుభ్రత చేప ట్టాలని, ప్రతి నెల 1, 11, 21 తేదీలలో నీటి ట్యాంకులను తప్పనిసరిగా శుద్ధి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాకు నీటి సంరక్షణలో అవార్డు వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ.. గు ట్టల ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, పొ లాల్లో నీటి కుంటలు, ఇళ్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలను పెంచాలన్నారు. వీటితో పాటు గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలన, పిల్లలందరినీ బడికి పంపించడం, మత్తు పదార్థాల నియంత్రణ, ట్రాఫిక్ ని బంధనల అమలు వంటి సా మాజిక బాధ్యతలపై గ్రామా ల్లో తీర్మానాలు చేసి కఠినంగా అమలు చేయాలని పిలుపు నిచ్చారు. అంతకుముందు అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయా శాఖలకు సంబంధించిన అంశాల పై వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ నరసింహులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీ పీఓ రమేష్, డీఆర్డీఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, పంచా యతీరాజ్ ఈఈ శివరాం, గ్రామీణ నీటి సరఫరా ఈఈ చంద్రమోహన్, డిఎల్పిఓలు ఫణిందర్, ప్రభాకర్, జిల్లా, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియ: పర్యవేక్షించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**సోనాల, జులై 09 ( ప్రజాజ్యోతి ):**నేడు సోనాల మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ఎమ్యునరేషన్ ప్రక్రియను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్యునరేషన్ ప్రక్రియ, ఫారాల నమోదు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో, స్థానిక నాయకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఎమ్యునరేషన్ ఫారాలను పూర్తిగా పూరించి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ బిఎల్ఓ (దీూ)లకు తిరిగి అందజేయాలని కోరారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు సక్రమంగా నమోదు కావాలంటే ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోనాల మండల అధ్యక్షుడు గాజుల పోతన్న, డీసీసీ కార్యదర్శులు లోలపు పోశెట్టి,హరి సింగ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా స్లాట్ బుకింగ్ ఇక మీ-సేవ కేంద్రాల్లో

రైతులు ఈ సదుపాయాన్ని స ద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**దిలాబాద్ బ్యూరో, జూలై 9, (ప్రజా జ్యోతి)** రైతులకు యూరియా పంపిణీ ప్రక్రియను మరింత సుల భత రం చేయాలనే ఉద్దే శంతో ప్ర భుత్వం యూ రియా స్లాట్ బు కింగ్ సే వలను మీ–సేవ కేంద్రా ల ద్వారా అందుబాటులోకి తీ సుకువచ్చిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం ఒక ప్ర కటనలో తెలిపారు స్మార్ట్‌ఫోన్ లేని రైతులు లేదా స్వయంగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసు కోలేని రైతులు తమ సమీపం లోని మీ–సేవ కేంద్రాలను సం ప్రదించి యూరియా కోసం ముందస్తుగా స్లాట్ బుక్ చేసు కోవాలని కలెక్టర్ సూచించా రు. ఈ కొత్త విధానం ద్వారా రైతులకు సమయపాలనతో పాటు ఇబ్బందులు తగ్గి, ఎ లాంటి అసౌకర్యం లేకుండా యూరియా పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ సేవపై రైతులకు విస్తృత అవ గాహన కల్పించాలని వ్యవ సాయ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ– డిస్ట్రిక్ట్ మేనేజర్లు యూరియా స్లాట్ బుకింగ్ ప్రక్రియను నిరం తరం పర్యవేక్షిస్తూ, మీ–సేవ కేంద్రాల ద్వారా సేవలు సక్ర మంగా అందేలా చర్యలు తీ సుకోవాలని సూచించారు. గ్రా మీణ ప్రాంతాల్లోని రైతులకు ఈ సదుపాయం గురించి వి స్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతి రైతు ఈ అవ కాశాన్ని వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టా లని ఆదేశించారు.జిల్లాలోని రైతులు తమకు సమీపంలోని మీ–సేవ కేంద్రాన్ని సంప్రదించి, అవసరమైన వివరాలతోయూ రియా స్లాట్‌ను ముందుగానే బుక్ చేసుకుని ఈ సౌకర్యాన్ని సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత



హై జంప్ మ్యాట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం ఇందిరా ప్రియ దర్శిని స్టేడియంలోనీ జిల్లా క్రీడా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన హై జంప్ మ్యాట్, మల్టీ డిజిటల్ ప్యానెల్ యూనిట్‌లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రా రంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏ డాది ప్రారంభంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ మీట్ సందర్భంగా అథ్లెటిక్ అసోసియే షన్ కోరిన విధంగా, జిల్లాలోని నేషనల్, స్టేట్ మెడలిస్టుల సౌకర్యార్థం ప్రభుత్వ గ్రాంట్ నిధులు 4.95 లక్షలతో హై జంప్ మ్యాట్‌ను మంజూరు చేసి నట్లు తెలిపారు.క్రీడాకారులకు ఇప్పటికే యూనిఫామ్స్, షూస్ వంటి కనీస వసతులు క ల్పించామని, విద్యాశాఖ అందజేసిన డిజిటల్ ప్యానెల్ యూనిట్ లను ప్రారంభించు కోవడం జరిగిందని వివరించారు. త్వరలోనే స్విమ్మింగ్ పూల్ వద్ద టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, అలాగే స్కూల్‌లో గీజర్, పెయింటింగ్ పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు కోరిన విధంగా డైట్ సమస్యను కాం ట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామన్నారు.జిల్లాకు గర్వకారణమైన ఈ స్పోర్ట్స్ స్కూల్ నుండి ఎంతో మంది క్రీడాకారులు మెడల్స్ సాధిస్తున్నారని కొనియా



డారు. క్రీ డలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగానే 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' లాంచ్ కానుందని చెప్తూ జిల్లాలో జూడో, రెస్లింగ్, కబడ్డీ మ్యాట్లను సిఎస్ ఆర్ నిధుల ద్వారా త్వరలోనే ఏర్పాటు చేసి క్రీడా మౌలిక వసతులను మరింత మెరుగు పరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు క్రీడా విద్యార్థుల హైజంప్ ప్రదర్శనను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ దయానంద్ రెడ్డి, గిరిజన సంక్షేమ క్రీడల అధికారి పార్థసారథి, కోచ్‌లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి



వ్యవసాయ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ అవసరం
ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో ముందస్తు చర్యలు చేపట్టాలి
జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రావెల్లడి





**ఖానాపూర్ జూలై 9 (ప్రజా జ్యోతి)**రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తలెత్తే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యత, సాగు పరిస్థితులు, ముందస్తు కార్యాచరణపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 30 వరకు ఎల్ నినో ప్రభావానికి సంబంధించి వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలించాలని సూచించారు. వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోతే వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, అవసరమైన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, రిజర్వాయర్లు, ఆనకట్టలు, కాలువలు తదితర నీటి పారుదల వనరుల పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాధార పంటల సాగు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వర్షాలు ఆలస్యమైతే రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ కాల వ్యవధిలో పండే పంటలు, నీటి పొదుపు పద్ధతులపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి శాఖ ముందస్తు కార్యాచరణ ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) సిద్ధం చేసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలను అమలు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, సి పి ఓ గంగారెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు అనిల్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదిలో కలెక్టర్ ఉపాధ్యాయులకు పాఠాలు



విద్యార్థి కేంద్రిత బోధనపై ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ఖానాపూర్ జూలై 9 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారిక బాధ్యతలతో పాటు విద్యా రంగం పట్ల తన ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటిచెప్పారు. గురువారం జిల్లా కేంద్రంలోని విజయ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, పరిశీలనకే పరిమితం కాకుండా స్వయంగా బోధన చేపట్టి ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేశారు. స్మార్ట్ బోర్డు సహాయంతో పాఠ్యాంశాలను ఎలా ప్రభావవంతంగా బోధించాలనే అంశాలను వివరిస్తూ, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే బోధనా పద్ధతులపై సూచనలు చేశారు. క్లిష్టమైన అంశాలను సరళంగా వివరించడం, విద్యార్థులను ఆలోచింపజేసే ప్రశ్నలు అడగడం, తరగతి గదిలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యాన్ని పెంచే విధానాలను వివరించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో కలెక్టర్ నేరుగా సంభాషించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. బోధనలో ఎదురయ్యే సవాళ్లు, వాటికి అనుసరించాల్సిన సమర్థవంతమైన విధానాలపై చర్చించారు. ఉపాధ్యాయులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇస్తూ, నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పై వాహనాల తనిఖీలు



**జైపూర్, జూలై 9: ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని ఇందారం ఎక్స్‌రోడ్‌లో ఎస్సై భూమేష్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై ఈ-చలాన్లు విధించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ (డీడీ) కేసులు నమోదు చేశారు. అనంతరం ద్విచక్ర వాహనదారులు, కార్ల డ్రైవర్లు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అధిక వేగంతో ప్రయాణించకుండా జాగ్రత్తలు పాటించాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దని ఎస్సై భూమేష్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ అమలు చేయాలి

సీఎంఓఏ అధికారుల దీక్షకు రిటైర్డ్ డిప్యూటీ సీఎంఓ సంఘీభావం
పదకొండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష




**జైపూర్, జూలై 9: ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో అధికారులకు పే అప్‌గ్రేడేషన్, పనితీరు ఆధారిత ప్రోత్సాహక వేతనం (పీఆర్పీ)తో పాటు ఇతర పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. జె. ప్రభాకర్ యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓఏ) కేంద్ర కమిటీ పిలుపు మేరకు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆయన గురువారం పాల్గొని అధికారులకు సంఘీభావం ప్రకటించారు. అధికారుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, అధికారుల ఐక్యతతో సాగుతున్న ఈ ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎంఓఏ ఆధ్వర్యంలో జూన్ 29 నుంచి జూలై 13 వరకు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష పదకొండో రోజుకు విజయవంతంగా చేరిందని నాయకులు తెలిపారు. పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ అమలుతో పాటు ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్షలో మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. జానకి, రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. జె. ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఅండ్ఎం) డి. విష్ణువర్ధన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఅండ్ఎం) పి. ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## శాశ్వత రెడ్ క్రాస్ సభ్యత్వం కార్డులు అందజేసిన కలెక్టర్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** అదిలాబాదులో పలువురికి రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యత్వం కార్డులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీలో జీవిత కాల సభ్యత్వం తీసుకున్న నవన్ రెడ్డి, విజయ్ కుమార్, నవీన్ రెడ్డి, మిలింద్, కిరణ్ లకు కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా చేతుల మీదుగా లైఫ్ మెంబర్ కార్డ్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ రాంచందర్ మహాత్మే పాల్గొన్నారు. సభ్యత్వం తీసుకున్న వీరంతా ప్రైవేట్ ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటూనే ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, రక్తదానం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

## సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

సామాజిక శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు

డియోలు షేర్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు

-- బోథ్ సీఐ డి. గురుస్వామి




**బజారత్నూర్ జూలై 09,(ప్రజా జ్యోతి)** సోషల్ మీడియా వేదికగా మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు, సందేశాలు షేర్ చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బోథ్ సీఐ డి. గురుస్వామి హెచ్చరించారు. బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బజార్ హత్నూర్ గ్రామానికి చెందిన కోత శంకర్ (61) అనే వ్యక్తి సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఫార్వర్డ్ మెసేజ్‌తో పాటు ట్యాగ్ వీడియోను పోస్టు చేసినట్లు బజార్హత్నూర్ పోలీసులు గుర్తించారు. ఈ పోస్టు రెండు మతాల మధ్య విద్వేషాలను ప్రేరేపించి, శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ మేరకు బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో మతపరమైన, కులపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలు, సందేశాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పోస్టు చేయవద్దని, ఫార్వర్డ్ చేయవద్దని సీఐ డి. గురుస్వామి సూచించారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయునిగా మారిన ఏసీఎంఓ పూర్కా ఉద్ధవ్

పిల్లలకు స్వయంగా పాఠాలు బోధించిన ఆసిఫాబాద్ ఏసీఎంఓ -- గిరిజన విద్యార్థుల నైపుణ్యాల పెంపుపై దృష్టి



**వాంకిడి, జూలై 9 (ప్రజా జ్యోతి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు ప్రధాన వైద్యాధికారి (ఏసీఎంఓ) పూర్కా ఉద్ధవ్ ఉపాధ్యాయుడి పాత్రను పోషిస్తూ విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించి ఆదర్శంగా నిలిచారు. గురువారం వాంకిడి మండలంలోని పలు ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలు, ఎస్ఎలెసీ చౌపన్‌గూడను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, తరగతి గదుల్లో విద్యార్థుల చదవడం, రాయడం, లెక్కలు చేసే సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం నల్లబల్లపై తెలుగు అక్షరాలు, సంఖ్యలు, ఆంగ్ల అక్షరాలు రాస్తూ పిల్లలకు స్వయంగా పాఠాలు బోధించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని పాఠాలను శ్రద్ధగా ఆలకించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడిన ఏసీఎంఓ పూర్కా ఉద్ధవ్, గిరిజన విద్యార్థుల్లో చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు పెంపొందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పాఠశాలల్లో బోధన నాణ్యతతో పాటు కనీస వసతుల కల్పనపై కూడా అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఉపాధ్యాయులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ఓరియెంటేషన్ కార్యక్రమం

జిల్లా స్పెషల్ అధికారికి మున్నూరు కాపు ఉద్యోగుల ఘన స్వాగతం



**మంచిర్యాల, 9,జులై ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) ఓరియెంటేషన్ కార్యక్రమం సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంచిర్యాల జిల్లా స్పెషల్ అధికారి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ కుంట సుధాకర్ పటేల్ కి జిల్లా పంచాయతీ రాజ్ మున్నూరు కాపు ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు రమేష్, పూర్ణచందర్, మండల పంచాయత్ అధికారులు శ్రీపతి బాపూరావు పటేల్, జి. అనిల్ పటేల్, వెంకటేష్ పటేల్, మహేష్ పటేల్, మంచిర్యాల జిల్లా టీఎన్జీవో కార్యదర్శి బొద్దు శ్రవణ్ పటేల్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు పూదరి నరేందర్, పలువురు పటేళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు పాల్గొని స్పెషల్ అధికారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల విజయవంతమైన అమలుకు ఈ ఓరియెంటేషన్ కార్యక్రమం దోహదపడుతుందని పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు.

# క్రీడా విశ్వవిద్యాలయం ద్వారా సరికొత్త కోర్సులు, ఉపాధి అవకాశాలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు అవసరమైన మానవ వనరులు, సహాయక సిబ్బందిని తయారు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా క్రీడా విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిం చిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఐఓఏ అధ్యక్షులు పి.టి.ఉషా, ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి వర్చువల్‌గా నిర్వహించిన యంగ్ ఇండియా ఫిజికల్ ఎ డ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ' ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టరేట్ సమా వేశ మందిరం నుండి అధికా రులతో కలిసి ఆయన హాజర య్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విశ్వవి ద్యాలయంలో స్పోర్ట్స్ మెడిసిన్, ఫిజియోథెరపీ, కౌన్సిలింగ్ వంటి క్రీడా అనుబంధరంగాలలో డిప్లొమా, పీజీ స్థాయి కోర్సులు అందు బాటులో ఉన్నాయన్నారు. అభినవ్ బింద్రా ఫౌండేషన్ వంటి ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు సైతం జరిగాయన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి దేశ, విదేశాలలో అద్భుతమైన భవిష్య త్తుతో పాటు ఉపాధి అవకా శాలు ఉంటాయని వివరించా రు. జిల్లాలోని యువత, క్రీడాకారులు ఈ కోర్సుల్లో చేరేలా అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిధు లతో పాటు క్రీడా కిట్లు, వస తుల కోసం కార్పొరేట్ సామా జిక బాధ్యత (సిఎస్ఆర్) మ ద్దతును తీసుకోవాలని సూ చించారు. జిల్లాలోని స్పోర్ట్స్ స్కూళ్లతో పాటు మైనారిటీ, ట్రైబల్, జ్యోతిబాపూలే, పీ ఎం శ్రీ పాఠశాలల్లోను క్రీడా వసతులను మెరుగుపరిచి, గ్రా మీణ స్థాయి నుంచే ప్రతిభా వంతులైన క్రీడాకారులను ముందుకు తీసుకు రావాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్. ఎస్. చిత్రు, రాజేశ్వర్, జిల్లా యువజ న క్రీడా శాఖ అధికారి దయా నంద్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, గిరిజ న సంక్షేమ శాఖ డిప్యూటీ డై రెక్టర్ ప్రేమకళ, శాఖ క్రీడా అధి కారి పార్థసారథి, ఇతర సంక్షే మ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం నుంచే చదువుపై ఆస క్తి పెంచు కుంటేనే ఉన్నత స్థా నాలకు చేరుకోవచ్చు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ విద్యార్థులు, ఆదివాసీ ప్రజల తో సమావేశం**

**లోకారి గిరిజన సంక్షేమ బాలి కల మినీ గురుకుల పాఠశాల సందర్శన**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీ**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** బాల్యం నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుంటేనే ఉన్నత స్థా నాలకు చేరుకోవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉద్బో దించారు.గాదిగూడ మండ లం లోకారి గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠ శాలను జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఆదివాసీ ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యా, ఉపాధి, భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పిం చారు. విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీమా ట్లాడుతూ, బాల్యం నుంచే చదువుపై ఆసక్తి పెంపొందించు కొని ప్రతిరోజూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, లైబ్రరీలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యనుఅ భ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ప్రభుత్వ ఉద్యో గాలతో పాటు అన్ని రంగాల్లో విజయాలు సాధిం చగలరని తెలిపారు. తల్లిదండ్రు లు తమ పిల్లలను చదువుతో పాటు ఉద్యోగ, వ్యాపార, వ్యవ సాయ తదితర రంగాలపై ప్రో త్సహిస్తూ వారి ప్రతిభను వెలి కితీసే దిశగా కృషి చేయాలని సూచించారు. ఆదివాసీ ప్రాం తాల విద్యార్థులు అందుబా టులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యా ర్థులతో కలిసి సా మూహిక భోజన కార్యక్రమం లోపాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో విద్యా ర్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువులు, లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.పాఠశాల విద్యార్థులకు మేధాశక్తిని పెంచే విధంగా చెస్, బిజినెస్, పలు క్రీడా సా మా గ్రిని అందజేసి చదువు తోపాటు ఆటల పై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, నార్నూర్ సీఐ అంజ మ్మ, గాది గూడ ఎస్సై రమ్య, ఆదివాసీ నాయకులు దౌలత్ రావు తుడసం, అమృతరావు, దుర్గ పటేల్, ఉపాధ్యాయుడు శేఖర్, విద్యార్థులు పాఠశాల సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

## అవమానకర వ్యాఖ్యలు, సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టే కంటెంట్ ను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం చట్టరీత్య నేరం

**అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే 100/112 సమాచారం ఇవ్వాలి,ఎవరైనా**

**ఉద్దేశ పూర్వకంగా కించపరిచే పోస్టులు అసత్య ప్రచారాలు, అసభ్య పోస్టులపై**

**కఠిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుంది.సోషల్ మీడియా ను బాధ్యతాయుతంగా వినియోగించాలి:బిబి**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్:**

**జులై 9, సిర్పూర్ టీ కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** సోషల్ మీడియా వేదికలను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియో గించాలని కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ సూచించారు.బుధవారం వారు మాట్లాడుతూ ఎవరినైనా ఉద్దేశపూర్వకంగా కించపరిచే పోస్టులు, అసత్య ప్రచారాలు, అవమానకర వ్యాఖ్యలు లేదా సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టే కంటెంట్‌ను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.తప్పుడు ప్రచారం, అసభ్యకర వ్యాఖ్యలు, నకిలీ ఖాతాల ద్వారా వేధింపులకు పాల్పడే వారిపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు సోషల్ మీడియాను సద్వి నియోగం చేసుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసు లకు లేదా అత్యవసర సేవల నంబర్లు 100 లేదా 112 కు



సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ నీతిక పంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



**లక్ష్మణ చాంద, జూలై 9 (ప్రజా జ్యోతి )** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలా వస్తకు చేరింది.స్లాబ్ పెచ్చులు ఊడి పోయి శిధిలా వస్థలో ఉన్న ఆరోగ్య కేంద్రంకు డాక్టర్లు వైద్యం చేయడం కష్టతరంగా మారిం ది. ఇప్పటి వరకు 25 సంవత్సరాల కిందట ఒకసారి మరమ్మతులు చేపట్టడంతో మళ్ళీ పెచ్చులుడుతూ ఉన్న భవనం కూలిపోయే స్థితి లో ఉన్నందున వెంటనే ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించి నూతన భవనాలు నిర్మించి ఆసుపత్రి లోని రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆర్.టి.ఐ టీజీ ఎన్ఎస్ పిసిఎస్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోక్కాల బాపయ్య మండల అధ్యక్షులు వేముల రాజు ప్రభుత్వానికి విన్నవించారు.

## గ్రామీణ నిరుద్యోగ యువత ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్ష ణలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిం చే లక్ష్యంతో ఉట్నూర్‌లోని భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి, అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను అర్హులైన యువత సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురు వారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్‌బీఐ ఆమోదిత శిక్షణ క్యాలెండర్ ప్రకారం వివిధ వృత్తులకు సంబంధించిన నైపు ణ్యాభి వృద్ధి శిక్షణలు, వ్యవ స్థాపక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ శిక్షణల ద్వారా యువత ఉపాధికి అవసరమై ననైపుణ్యాలను పెంపొందిం చుకోవడంతో పాటు స్వయం ఉపాధి రంగంలో అడుగుపె ట్టేందుకు అవసరమైన అవగాహన, మార్గదర్శకత్వం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని మండలాల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మ హిళా సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఈ శిక్షణ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన నిరుద్యోగ గ్రామీణ యువతను గుర్తించి శిక్షణలకు పంపేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు.నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు చిన్నత రహా పరిశ్ర మలు, సేవారంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం,బ్యాంకులు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాల ప్రయోజనాలను ఈ శిక్షణల ద్వారా సమర్థవంతంగా వినియోగిం చుకోవచ్చన్నారు. శిక్షణా కా ర్యక్రమాల వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం తదితర సమా చారం కోసం ఉట్నూర్‌లోని ఎస్‌బీఐ కార్యాలయాన్ని సంప్రదించా లని కలెక్టర్ తెలిపారు.

# భవిష్యత్తును మార్చగలిగే అ త్యంత శక్తివంతమైన ఆయు ధం చదువే

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**గాదిగూడ మండలం లోకారి గ్రామంలో ఆధునిక సదు పా యాలతో పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో లైబ్రరీ ప్రారంభం యూపీఎస్సీ, గ్రూప్స్, ఎస్ఐ, కానిస్టేబుల్, డీఎస్సీ, టీజీటీ, ఆర్ఆర్బీ తదితర పోటీ పరీ క్షలకు ఉపయోగపడే 500కు పైగా పుస్తకాల ఏర్పాటుయువత ఉన్నత విద్య అభ్య సించి ఉన్నత స్థానాలకు ఎద గాలి**






**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** ఆదివాసీ ప్రాంతాల్లో విద్యా వికాసమే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అనే లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ మరో వినూత్న కార్యక్రమా నికి శ్రీకారం చుట్టింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక చొరవతో గాదిగూడ మండలంలోకారి గ్రామంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత, విద్యార్థుల కోసం అధునాతన సదుపాయా లతో కూడిన లైబ్రరీని ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఎస్పీకి ఆదివాసీ పెద్దలు సంప్రదాయ డప్పు వాయి ద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరంలో కారి గ్రా మంలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివా ళు లర్పించి లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “పేదరికాన్ని, వెనుకబాటుతనాన్ని జ యించే గొప్ప ఆయుధం చదువు మాత్రమే. యువత పుస్త కాలతో స్నేహం చేస్తే వారి భవిష్యత్తు మారుతుంది” అని అన్నారు. వయస్సుతో సంబం ధం లేకుండా ప్రతి ఒక్కరూ లైబ్రరీని వినియోగించు కోవాలని, ముఖ్యంగా యువత ప్ర తిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు పిల్లల్లో చదివే అలవాటును పెంపొం దించే బాధ్యత తీసుకో వాలని, ప్రతిరోజూ లైబ్రరీకి పంపి విజ్ఞా నాన్ని పెంపొందించేలా ప్రోత్స హించాలని కోరారు. ఈ లైబ్రరీ లో యూపీఎస్సీ, గ్రూప్స్, ఎస్ ఐ, కానిస్టేబుల్, డీఎస్సీ, టీజీ టీ, ఎస్ఎస్బీ, ఆర్ఆర్బీ తదితర అన్ని ప్రధాన పోటీ పరీక్షలకు సంబంధించిన 500కు పైగా పుస్తకాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల యువత ఈ అవకాశాన్ని స ద్వినియోగం చేసుకొని ప్రభు త్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, త్వరలో పోలీసు శాఖలో నిర్వహించనున్న ఉద్యోగ నియామ కాల కోసం ప్రత్యేక ఉచిత శిక్షణ కార్యక్రమాలు కూడా చేప ట్టనున్నట్లు తెలిపారు. యువత వాటిని వినియోగించుకుని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, నార్నూర్ సీఐ అంజమ్మ, గాదిగూడ ఎస్సై రమ్య, ఆదివాసీ నాయకులు దౌలత్‌రావు తుడసం, అమృతరావు, ఉపాధ్యాయుడు శేఖర్, గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువత, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

**వ్యవసాయ పరిస్థితులపై ని రంతర పర్యవేక్షణ అవసరం**

**ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో ముంద స్తు చర్యలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9, (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తలెత్తే పరిస్థితులను ముందుగానే అంచనా వే సి, వ్యవసాయ రంగంపై ప్రతి కూల ప్రభావం పడకుండా అ ధికారులు సమన్వయంతో ప నిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రా వు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి సంజ య్ జాజు హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన కలెక్టర్ విసి హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితు లు, నీటి లభ్యత, సాగు పరిస్థి తులు, ముందస్తు కార్యాచర ణపై విస్తృతంగా సమీక్ష నిర్వ హించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 30 వరకు ఎల్ నినో ప్రభావానికి సంబంధించి వాతావరణ పరిస్థి తులను నిరంతరం పరిశీలించాలని సూచించారు. వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోతే వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, అవసరమైన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, రిజర్వా యర్లు, ఆనకట్టలు, కాలువలు తదితర నీటి పారుదల వనరు ల పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని, అం దుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు చేప ట్టాలని సూచించారు. వర్షాధార పంటల సాగు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వర్షాలు ఆలస్యమైతే రైతులకు ప్ర త్యామ్నాయ పంటలు, తక్కువ కాల వ్యవధిలో పండే పంటలు, నీటి పొదుపు పద్ధతులపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాల ని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల ను దృష్టి లో ఉంచుకుని ప్రతి శాఖ ముందస్తు కార్యాచరణ ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) సిద్ధం చేసుకోవాలని, రైతుల కు ఎలాంటి ఇబ్బందు లు తలె త్తకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరిస్థితులను ఎప్ప టికప్పుడు సమీక్షిస్తూ అవస రమైన చర్యలను అమలు చే యాలని ఆదేశించారు. ఈ వీ డియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్, ఉద్యాన వన శాఖ అధికారి నర్సయ్య, నీ టి పారుదల శాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాలూకా హెడ్ కోటర్ సిర్పూర్(టి) వరకు భాగ్యనగర్,నాగపూర్ ప్యాసింజర్, దక్షన్ ఎక్స్ప్రెస్, తెలంగాణ ఎక్స్ప్రెస్ ట్రైన్ లు పొడిగించాలని

**గోవింద్పూర్ లో అంబేద్కర్ భవన్ నిర్మించాలని**

**సీసీ రోడ్ల శంకుస్థాపనకు వచ్చిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ)గోడం నాగేష్ కు:**

**వినతి పత్రం అందజేసిన వార్డ్ మెంబర్ అస్లంబిన్**

**అబ్దుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీన్ ఉద్దీన్:**



**జులై 9, సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలో బుధవారం పఠాన్ మొహల్లా,బెంగాలీ క్యాంపులో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ పథకం కింద మంజూరైన సీసీ రోడ్లను సిర్పూర్ (టి) శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ రావుతో కలిసి శంకుస్థాపన చేయడానికి వచ్చిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) గోడం నాగేష్, కు సిర్పూర్(టి) మండల కేంద్రంలోని గోవింద్పూర్ లో అంబేద్కర్ భవన్ మంజూరు చేయాలని అదేవిధంగా తాలూకా హెడ్ క్వార్టర్ సిర్పూర్(టి) వరకు భాగ్యనగర్, నాగపూర్ ప్యాసింజర్, దక్షన్,తెలంగాణ ఎక్స్ప్రెస్ ట్రైన్ లను సిర్పూర్ (టి) వరకు పొడిగించాలని వార్డ్ మెంబర్ అస్లాంబిన్ అబ్దుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీన్‌ఉద్దీన్ ఎంపీ గోడం నాగేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన అనంతరం మాట్లాడుతూ.. సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు హైదరాబాద్, మహారాష్ట్ర కు వెళ్లడానికి ప్రయాణ సౌకర్యాలు లేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు కాబట్టి సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజల ప్రయాణ సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే నాగపూర్ ప్యాసింజర్,భాగ్యనగర్ ట్రైన్, దక్షన్ ఎక్స్ప్రెస్, తెలంగాణ ఎక్స్ప్రెస్ ట్రైన్‌లను వెంటనే సిర్పూర్ (టి)వరకు పొడిగించాలని కోరారు. వినతి పత్రం తీసుకొని సిర్పూర్(టి) నియోజక వర్గ ప్రజల ప్రయాణ సమస్యలను ఓపికతో విన్న ఎంపీ గోడం నాగేష్ సానుకూలంగా స్పందించి ట్రైన్ లను వెంటనే సిర్పూర్ (టి)వరకు పొడిగించే చర్యలు చేపడతామని ఎంపీ గోడం హామీ ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీనుద్దీన్ వార్డ్ మెంబర్ అస్లాంబిన్ అబ్దుల్లా తెలిపారు. అనంతరం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) గోడం నాగేష్ సిర్పూర్(టి) మండలం లోని బెంగాలీ క్యాంపులో రూ. 22 లక్షలు మరియు పఠాన్ మొహల్లాలో రూ. 11 లక్షల అంచనాలతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద మంజూరైన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి)సర్పంచ్ వొడ్డేటి నాగమణి, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, వార్డుసభ్యులు,అస్లంబిన్ అబ్దుల్లా,సాయి,భాజపా మండల అధ్యక్షురాలు చంకపురి లావణ్య, నాయకులు ఒడ్డేటి నానయ్య,రాచర్ల మహేష్, అభినయ్ కమలాకర్, ఎల్ములే శంకర్, శ్యామ్ రావు, దివాకర్, కంద్ల సంతోష్, శ్రీనివాస్,శివ, అశోక్ ఆర్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీన్ ఉద్దీన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగొండలో గంజాయి ముఠా గుట్టురట్టు.. ముగ్గురు అరెస్ట్!

**బుద్ధికొండ రోడ్డు సమీపంలో గంజాయి విక్రయాలు.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు!**

**నేరడిగొండ, జులై 09 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలో నిషేధిత గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు గురువారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రంలోని బుద్ధికొండ రోడ్డు సమీపంలో కొందరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీంతో ఎస్సై ఇమ్రాన్ ఖాన్ తన సిబ్బందితో కలిసి గురువారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూడగానే నల్లటి ప్లాస్టిక్ కవర్లతో పారిపోవడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుల వివరాలు:**

1. గిద్ది రమేష్ (43), తండ్రి: భీమన్న
2. యాట రాజేష్ (29), తండ్రి: పందరి
3. షేక్ తబ్రీజ్ పాష (49), తండ్రి: షేక్ హుస్సేన్



సదరు నిందితుల వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, వాటిలో ఎండిన గంజాయి లభ్యమైంది. తాము గంజాయి విక్రయిస్తున్నట్లు నిందితులు స్వచ్ఛందంగా అంగీకరించడంతో, వారి వద్ద నుంచి గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ ఖాన్ వెల్లడించారు.

# సర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** సర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామ న్న విజ్ఞప్తి చేశారు. ఆదిలాబా ద్ పట్టణంలో గురువారంమూ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంజేపీ) కార్యాలయాన్ని మాజీ మంత్రి జోగు రామన్న సందర్శించారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్ అవగాహన కార్యక్రమాలను పరిశీలించి, నిర్వాహకులను అభినందించారు. ఈ సంద ర్భంగా జోగురామన్న మాట్లా డుతూ, జూలై 24లోపు అర్హు లైన ప్రతి ఓటరు తమ ఎన్యు మరేషన్ ఫారాలను పూర్తి చే సి సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని కోరారు. ఫారాలు నింపే ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కో ల్పోకుండా ఎంజేపీ సంస్థ చే స్తున్న సేవలు అభినందనీయ మని అన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాలు, నిరక్షరా స్యులు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా సంస్థ సభ్యులు




ముం దుండి సహాయం చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఈ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషికి అభినందనలు తెలుపుతూ, భవిష్య త్తులో కూడా తమ వంతు పూర్తిసహకారం అందిస్తామ ని జోగు రామన్న భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స య్యద్ ఫెరోజ్ హైమద్, ఎం. ఏ. బషీర్ హైమత్, సాజితో ద్దీన్, మహమ్మద్ రిజ్వాన్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 10న "విద్యా సంస్థల బంద్" ను విజయవంతం చేయండి

## వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** నేడు (10న) వామపక్ష విద్యా ర్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు విద్యాసంస్థల బంద్ పాటించి సహకరించాలనివా మపక్ష విద్యార్థి సంఘాల నా యకులు కోరారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గేడాం కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభు త్వం భర్తీ చేయడం లేదని, ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేయకుండా నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తోందని, విద్యార్థులకు నా ణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మ రించిందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల కొరత, హాస్టళ్లలో సమస్యలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీ యింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్, ఎం ఈ ఓ ,డిఈఓ తదితర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీవో నెం. 7, 8, 9లను రద్దు చేయాలని, ఇంటర్, డిగ్రీ, యూనివర్సిటీ విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లు, గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన సౌ కర్యాలు అందించాలని, విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యాసంస్థలో ఐసిసి కమిటీ లను ఏర్పాటు చేయాలని, కా ర్పొరేట్ విద్యా వ్యవస్థ నియం త్రణకు చర్యలు తీసుకోవడం తో పాటు, విద్యపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచాలని, ఈ డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా జూలై 10న నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో వామపక్ష విద్యార్థి సం ఘాల నాయకులు మడావి గణేష్, ఇశాంత్, అశోక్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా పి. అమృత శ్రీ బాధ్యతల స్వీకరణ



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 9 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గా పి.అమృతశ్రీ గురువారం పూర్తి అదనపు బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను కలెక్టరేట్ కార్యాలయంలో ఆమె మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకులు, ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఆహార భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేస్తా మని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల తయారీదారులు, పంపిణీదారులు, హోటళ్లు, హాస్టళ్లు, రెస్టారెంట్లు, అలాగే రోడ్డు పక్కన చిన్న చిన్న బండ్ల పై వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారుల వరకు ప్రతి ఒక్క రూ తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ అనుమతులు కలిగి ఉండాలని అన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారిక వెబ్‌సైట్‌లో అన్ని ప్రాంతీయ భాష ల్లో అందుబాటులో ఉన్నాయని, వ్యాపారులు దీనిని గమనించి వెంట నే అనుమతులు పొందాలని కోరారు. నిబంధనల ప్రకారం నాణ్య మైన, పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసిన ఆహారాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని, ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఆహార నాణ్యత లో పాలపై సమాచారం లేదా ఫిర్యాదుల కొరకు 990 8978790, 9059809823, 9618554411 లకు ఫోన్ ద్వారా లేదా నేరుగా సంప్రదిం చవచ్చని ఆమె పేర్కొన్నారు.

# అంగన్వాడి, ఆయ పోస్టుల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకారంగా నోటిఫికేషన్ ఇవ్వాలి

**ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

**ఆదిలాబాద్ జూలై 09 (ప్రజా జ్యోతి)** అదిలా బాద్ జిల్లాలోని, ఉట్నూర్ నార్నూ ర్ గాదిగూడ మండలాలలో నిన్న విడుదల చేసిన అంగన్వా



డి, ఆయా నియామక నోటిఫికేషన్ లో ఎస్సీ రిజర్వేషన్ల ప్రకారం గా ఇవ్వకుండా పాత నిబంధనల ప్రకారంగా నోటిఫికే షన్ జారీ చేయడం ఎస్సీ వర్గీకరణ చట్టానికి విరుద్ధం, కావున తక్షణమే జిల్లా పరిపాలన అధికారి ఈ నోటిఫికేషన్ రద్దుచేసి ఎస్సీ వర్గీకరణ ప్రకారం గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ప్రకారంగా అన్ని జిల్లాలలో ఏ విధంగా అయితే రిజర్వేషన్ ప్రకారంగా నోటిఫికేషన్ జారీ చేస్తున్నారో ఆవిధంగా జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, సీనియర్ నాయకులు, పుల్లూరి రాజన్న మాదిగ, మేకల జితేందర్, చందాల అశోక్ మాదిగ, నవీను తదితరులు పాల్గొన్నారు.